క్లుప్తంగా

మోతె ఎస్‌ఐగా వెంకటేశ్వర్లు బాధ్యతల స్వీకరణ



బాధ్యతలు స్వీకరిస్తున్న ఎస్‌ఐ

మోతె : మోతె నూతన ఎస్‌ఐగా వెంకటేశ్వర్లు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు, ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు.

హుజూర్‌నగర్ తహసీల్దార్‌గా నాగార్జునరెడ్డి



నాగార్జునరెడ్డి

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌నూతన తహసీల్దార్‌గా ఎం.నాగార్జునరెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ తహసీల్దార్‌గా పనిచేసిన వజ్రాల జయశ్రీ నల్ల గొండ జిల్లా త్రిపురారం తహసీల్దార్‌గా బదిలీపై వెళ్లారు. దీంతో నల్లగొండ తహసీల్దార్‌గా ఉన్న నాగార్జునరెడ్డి హుజూర్‌నగర్‌కు బదిలీపై వచ్చారు.

కల్తీ విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవు

కోదాడరూరల్ : రైతులకు కల్తీ విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే సదరు డీలర్లపై చట్టరీత్యా చర్యలు తప్పవని ఏడీఏ వాసు అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని పలు విత్తన, ఎరువుల దుకాణాల్లో ఏఓ పి.రజినితో కలిసి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా దుకాణాల్లోని స్టాక్ రిజిస్టర్లు, ధరల పట్టికలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేరున్న కంపెనీలకు చెందిన నాణ్యమైన విత్తనాలను విక్రయించాలని, అధిక ధరలకు విక్రయించవద్దని సూచించారు.

ఆరోగ్య సూత్రాలు పాటించాలి



విద్యార్థులకు ఆరోగ్య సూత్రాల గురించి వివరిస్తున్న డాక్టర్ రంగాచార్యులు

చిలుకూరు : విద్యార్థులు నిత్యం ఆరోగ్య సూత్రాలు పాటిస్తూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆరోగ్య భారతి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, డాక్టర్ ఎన్‌సీ రంగాచార్యులు అన్నారు. గురువారం చిలుకూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆరోగ్య సూత్రాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తెల్లవారుజామున 5.30 గంటల లోపు నిద్ర లేచి ఉదయాన్నే కనీసం అర లీటర్ నీరు తాగి యోగా, వ్యాయామం చేస్తే రోగాలకు దూరంగా ఉండవచ్చని తెలిపారు. అనంతరం యోగా ట్రిప్స్ సూచించారు. కార్యక్రమంలో పూజారులు సిరికొండ అనంత కృష్ణామాచార్యులు, పృథ్వీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బీజేపీ కోదాడ పట్టణ అధ్యక్షుడిగా హనుమంతరావు



హనుమంతరావు

కోదాడఅర్బన్ : బీజేపీ కోదాడ పట్టణ అధ్యక్షుడిగా పార్టీ సీనియర్ నాయకుడు, జిల్లా కార్యవర్గ సభ్యుడు సాతులూరి హనుమంతరావు నియమితులయ్యారు. ఈమేరకు గురువారం పార్టీ జిల్లా అధ్యక్షుడు బొబ్బా భాగ్యారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా హనమంతరావు మాట్లాడుతూ వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పట్టణంలో పార్టీని పటిష్టపరిచేందుకు శక్తి వంచన లేకుండా పనిచేస్తానని అన్నారు. తనను పట్టణ అధ్యక్షుడిగా నియమించిన జిల్లా అధ్యక్షుడు బొబ్బా భాగ్యరెడ్డి, జిల్లా ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి యశ్వంత్, సీనియర్ నాయకులు, పట్టణ కమిటీ, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.

పెదవీడు పంచాయతీ కార్యాలయం తనిఖీ

మఠంపల్లి : మండలంలోని పెదవీడు గ్రామపంచాయతీ కార్యాలయాన్ని కోదాడ డీఎల్‌పీఓ శ్రీరాములు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించారు. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగంగా పూర్తిచేయాలని సూచించారు. సర్పంచ్ సయ్యద్‌బీబీకుతుబ్, పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్‌నాయక్, బిల్ కలెక్టర్ నాగేశ్వరరావు, ఉన్నారు.

దేవాదాయ శాఖ నోటీస్‌ను ఉపసంహరించుకోవాలి

కోదాడరూరల్ : మండల పరిధిలోని ఎర్రవరంలో గల దూళ్లగుట్ట శ్రీబాల ఉగ్ర లక్ష్మీనరసింహ స్వామి ఆలయాన్ని స్వాధీనం చేసుకుంటామని దేవాదాయ- ధర్మాదాయశాఖ పంపిన నోటీసును ఉపసంహరించుకోవాలని గ్రామానికి చెందిన భక్తులు గురువారం తెలిపారు. ఆలయాన్ని గ్రామస్తులు, భక్తుల విరాళాలతో అభివృద్ధి చేసుకుంటామని, దేవాదాయ శాఖ స్వాధీనం చేసుకుంటామని అనడం సరికాదన్నారు. కొందరు కావాలనే ఆలయంపై దుష్ప్రచారం చేస్తున్నారని ఇదిసరైన పద్ధతి కాదన్నారు. కార్యక్రమంలో పెండెం తారక్‌గౌడ్, వేమూరి గోవిందరావు, బూర శ్రీను, గోపిచారి, నాగభూషణం, అంజి, సుధాకర్, గోపి, నాగరాజు ఉన్నారు.

రైతుల పక్షపాతి ముఖ్యమంత్రి కేసీఆర్



కోదాడలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



నేరేడుచర్లలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



మునగాలలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్, రైతు సంఘం నాయకులు

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : సీఎం కేసీఆర్ రైతు పక్షపాతి అని పీఏసీఎస్ చైర్మన్ కలగొట్ల కోటిరెడ్డి అన్నారు. రైతులకు లక్ష రుణమాఫీ ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గురువారం చింతలపాలెం మండలం దొండపాడు పీఏసీఎస్‌లో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అదేవిధంగా చింతలపాలెం మండల కేంద్రంలో పీఏసీఎస్ చైర్మన్ రంగాచారి ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎం.సత్యనారాయణరెడ్డి, ఎ.వెంకటరంగారెడ్డి, పి.శ్రీనివాసరావు, ఎం.వెంకటరెడ్డి, బి.మధు, జగన్నాథరెడ్డి, మల్లయ్య, వెంకటేశ్వరరెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌లో..

లక్ష రుణమాఫీ ప్రకటించిన సీఎం కేసీఆర్ చిత్రపటానికి హుజూర్‌నగర్‌లోని పీఏసీఎస్‌లో పాలాభిషేకం చేశారు. వైస్ చైర్మన్ కంచర్ల మధుసూదన్ రెడ్డి, డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

కోదాడ : సీఎం కేసీఆర్ రూ.19 వేల కోట్ల రైతు రుణాలను మాఫీ చేయాలని నిర్ణయం తీసుకోవడంపై గురువారం కోదాడలోని రంగా థియేటర్ సెంటర్‌లో బీఆర్ఎస్ నాయకులు కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు చందు నాగేశ్వరరావు, కోట మధు, కందుల చంద్రశేఖర్, కల్లూరి పద్మజ, గుండెల సూర్యనారాయణ, షఫీ, శ్రీనివాస్, ఖాజా, ఉపేందర్, డాక్టర్ బ్రహ్మం, పాండు, ముస్తాఫా పాల్గొన్నారు.

కోదాడరూరల్ : లక్ష రూపాయల లోపు రైతు రుణమాఫీ చేస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించడం పట్ల మండలంలోని గుడిబండలో ఎంపీపీ చింత కవితారాధారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, రైతులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఎండీ.సలీం, గీత, ఎరగాని శ్రీను, భిక్షం, శేషు, వెంకటేశ్వరరెడ్డి, సురేష్, అంబేద్కర్, రంగయ్య, పుల్లారావు, జానీ, బుచ్చయ్య ఉన్నారు.

గరిడేపల్లి : మండలంలోని కీతవారిగూడెంలో గురువారం రాయినిగూడెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి ఆ సంఘం చైర్మన్ ముప్పారపు రామయ్య పాలాభిషేకం చేశారు. కేసీఆర్ రైతులకు రుణమాఫీ ప్రకటించడం అభినందనీయమన్నారు. , అధికారులు, పీఏసీఎస్ సభ్యులు, రైతులు ఉన్నారు.

మునగాల : సీఎం కేసీఆర్ రైతు బాంధవుడు అని రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు సుంకర అజయ్‌కుమర్, పార్టీ మండల అధ్యక్షుడు తొగరు రమేష్ అన్నారు. రూ.లక్ష రుణమాఫీని అమలు చేస్తూ సీఎం కేసీఆర్ ఆదేశాలు జారీ చేయడాన్ని హర్షిస్తూ గురువారం మునగాల పీఏసీఎస్ కార్యాలయ ఆవరణలో సొసైటీ అధ్యక్షుడు కందిబండ సత్యనారాయణ ఆధ్వర్యంలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు గోపిరెడ్డి నాగిరెడ్డి, తొగరు సీతారాములు, చెన్నారెడ్డి, ఉప్పుల యుగంధర్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, గన్నా నరసింహారావు, శ్రీనివాస్, లింగయ్య, వెంకటేశ్వర్లు, సైదా, శ్రీనివాస్, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

చిలుకూరు : సీఎం కేసీఆర్ రైతు పక్షపాతి అని డీసీసీబీ డైరెక్టర్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కొండా సైదయ్య అన్నారు. సీఎం కేసీఆర్ రైతు రుణమాఫీ ప్రకటించడంపై గురువారం చిలుకూరులోని ప్రాథమిక సహకార సంఘం కార్యాలయం వద్ద కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు దొడ్డా సురేష్‌బాబు, పీఏసీఎస్ చైర్మన్ అలసకాని జనార్దన్, డైరెక్టర్ కస్తూరి సైదులు, నాయకులు పాషా, అశోక్, నాగేశ్వరరావు, రాంబాబు, లింగరాజు, సాయి, వెంకటి తదితరులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్ : దొండపాడులో..



చిలుకూరులో..

పాలకవీడు : సీఎం కేసీఆర్ పంట రుణాల మాఫీ ప్రకటన చేయడాన్ని హర్షిస్తూ గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార పరపతి సంఘం కార్యాలయంలో బీఆర్ఎస్ శ్రేణులు, రైతులు, ప్రజాప్రతినిధులు కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కిష్టిపాటి అంజిరెడ్డి, నర్సింహ, అచ్చమ్మ, జాన్‌రెడ్డి, అచ్చయ్య, వెంకట్‌రెడ్డి, సైదిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకోవడంపై హర్షం వ్యక్తం చేస్తూ గురువారం బీఆర్ఎస్ పట్టణ, మండల పార్టీల ఆధ్వర్యంలో నేరేడుచర్ల ప్రధాన కూడలిలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, జెడ్పీటీసీ రాపోలు నర్సయ్య, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ అప్పిరెడ్డి, నాయకులు రమేష్‌బాబు, బాషా, నాగరాజు, వెంకటేశ్వర్లు, సుందరయ్య, శ్రీకాంత్, వీరయ్య, శ్రీనివాస్, కళావతి తదితరులు ఉన్నారు.

నడిగూడెం : రైతుల రుణమాఫీ చేస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించడంతో గురువారం నడిగూడెం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ యాతాకుల జ్యోతి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు వెంకటనర్సయ్య, బడేటి చంద్రయ్య, నాయకులు గడ్డం మల్లేష్, జలీల్, శ్రీను, ఆంజనేయులు, మౌలానా, వెంకటేశ్వర్లు, ఉపేందర్ పాల్గొన్నారు.



గురువారం అసెంబ్లీ సమావేశాలకు హాజరవుతున్న నల్లగొండ, హుజూర్‌నగర్ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్‌రెడ్డి, శానంపూడి సైదిరెడ్డి

పేద విద్యార్థుల చదువుకు చేయూత



చెక్కు అందజేస్తున్న బద్వేల్ మోహన్‌రెడ్డి

అనంతగిరి : మండలంలోని కిష్టాపురం గ్రామానికి చెందిన పేద విద్యార్థులు పెద్దపంగు అజయ్, సంజయ్‌ల చదువుకు గ్రామానికి చెందిన అభిజ్ఞా శ్రీకాంత్‌రెడ్డి చేయూతనందించారు. వివరాలు.. పెద్దపంగు శ్రీను కుమారులు అజయ్, సంజయ్‌లు వరంగల్ ఎన్‌ఐటీలో ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్ చదువుతున్నారు. పేదరికంలో ఉన్న వారు చదువుకోవడానికి ఆర్థిక ఇబ్బందులు అడ్డు వస్తుండటంతో విదేశాల్లో ఉన్న అభిజ్ఞాశ్రీకాంత్‌రెడ్డి రూ.1.10 లక్షల చెక్కును తన మామ బద్వేల్ మోహనరెడ్డి ద్వారా గురువారం కిష్టాపురంలో విద్యార్థుల కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో కత్రం పుల్లారెడ్డి, సత్యనారాయణరెడ్డి, జ్ఞానేందర్‌రెడ్డి, సర్పంచ్ జానమ్మవెంకటప్పయ్య, మోష, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సహకారంతో స్వచ్ఛ కోదాడ సాధ్యం

కోదాడఅర్బన్ : ప్రజల సహకారంతోనే కోదాడను స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దడం సాధ్యమవుతుందని మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని లారీ అసోసియేషన్ కార్యాలయంలో స్వచ్ఛ సర్వేక్షన్‌పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మున్సిపల్ సిబ్బందికి పట్టణ ప్రజలు సహకరించి స్వచ్ఛ సర్వేక్షన్‌లో కోదాడను ప్రథమ స్థానంలో నిలపాలన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా లారీ అసోసియేషన్ నాయకులు కమిషనర్‌ను శాలువాతో సత్కరించారు. సమావేశంలో లారీ ఓనర్స్ నాయకులు నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, రామారావు, మధార్, నర్సయ్య, నరసరాజు, ప్రసాద్, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్ కమిషనర్‌ను సత్కరిస్తున్న లారీ యజమానులు

సమస్యల పరిష్కారానికి పీఆర్‌టీయూ కృషి



మఠంపల్లిలో పీఆర్‌టీయూ సభ్యత్వాలు అందజేస్తున్న జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, నాయకులు

మఠంపల్లి : రాష్ట్రంలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి టీఎస్ పీఆర్‌టీయూ సంఘం విశేషంగా కృషి చేస్తుందని ఆ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చంద్రశేఖర్, రామలింగారెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రం సమీపంలోని మోడల్ స్కూల్‌లో ఉపాధ్యాయులకు పీఆర్‌టీయూ టీఎస్ సంఘం సభ్యత్వాలను అందజేసి మాట్లాడారు. ఆ సంఘం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వెంకట్‌రెడ్డి, వీరబాబుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా నాయకులు క్రిష్టారెడ్డి, నరేష్, రమేష్‌రెడ్డి, మీరావళి, బత్తిని గోపి, గురవయ్య, బ్రహ్మారెడ్డి, రామక్రిష్ణ, సత్యనారాయణ, నాగయ్య, వెంకట్‌రామ్, శ్రీనివాసరెడ్డి, శ్రీలత, మమత, వసంత, లక్ష్మి, నిర్మల, భారతి, స్వాతి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రమేష్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

నడిగూడెం : ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో పీఆర్‌టీయూ ముందంజలో ఉందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు జ్యోతుల చంద్రశేఖర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఆ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు కొంపెల్లి గోపిరెడ్డి, ప్రధాన కార్యదర్శి సీహెచ్.రామలింగారెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కట్కూరి మధుసూదన్ రెడ్డి, నాయకులు తీగల నరేష్, వీరబాబు, శ్రీనివాసరావు, కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

నడిగూడెం : ఉచిత పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ యాతాకుల జ్యోతి కోరారు. గురువారం మండలంలోని బృందావనపురంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేసే కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. రైతులు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పశు వైద్యాధికారి రవినాయక్ మాట్లాడుతూ గ్రామంలో 56 ఆవులు, 568 గెదెలు, 108 దుడలకు టీకాలను వేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పెంచికల్‌దిన్న ఎంపీటీసీ ఎల్లబోయిన లింగయ్య, వైద్య సిబ్బంది నర్సింహచారి, సబేరా, స్వప్న, భాస్కర్, గోపాలమిత్రలు రామయ్య, సైదులు, భుజంగరావు, సాయికృష్ణ, పాడి రైతులు నర్సింహారావు, సుధాకర్‌రావు, రమేష్, సోములు తదితరులు ఉన్నారు.



నడిగూడెం : గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీని ప్రారంభిస్తున్న ఎంపీపీ జ్యోతి

కార్యక్రమంలో మండల పశువైద్యాధికారిణి డాక్టర్.బి.అఖిల, సిరిపురం వైద్యాధికారి డాక్టర్.మాదుపల్లి రవి కుమార్, ఎంపీటీసీ గోలి సునిత, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

మునగాల : ఉచిత పశువైద్య శిబిరాలను రైతులు, పశుపోషణదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ ఎలక బిందు కోరారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పశువైద్యశాలలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. పశువైద్యధికారి భాస్కర్, ఎంపీడీఓ బి.వెంకటేశ్వర్లు, పశువైద్యశాల సిబ్బంది డి.రవి, బి.శ్రీనివాస్, గోపాలమిత్ర ఎం.సైదులు, రైతులు, పశుపోషణదారులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : మండలంలోని దిర్శించర్ల పశువైద్య ఉప కేంద్రంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీని జెడ్పీటీసీ రాపోలు నర్సయ్య ప్రారంభించి మాట్లాడారు.

దేవుని కరుణతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

పాలకవీడు : దేవుని కరుణతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ వెంకటేష్ చౌహాన్ అన్నారు. గురువారం మండలంలోని శూన్యపహాడ్ లో నిర్వహించిన తీజ్ వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. పల్లెటూర్లు సంస్కృతి, సంప్రదాయాలకు పుట్టినిల్లు అని అన్నారు. బీఎస్‌పీ జిల్లా ఇన్‌చార్జ్ రాపోలు నవీన్, సౌత్ జోన్ కన్వీనర్ కవిత, అభుమందర్, గిరిజన శక్తి రాష్ట్ర నాయకుడు మధునాయక్, నర్సింహారావు, వెంకటేశ్వర్లు, గణేష్‌నాయక్, కిషన్, రాహుల్‌నాయక్, హర్యానాయక్, నాగార్జున పాల్గొన్నారు.



తీజ్ వేడుకల్లో పాల్గొన్న బీఎస్పీ నాయకులు, గిరిజనులు

పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలి

హుజూర్‌నగర్‌రూరల్ : చిన్నారులకు, విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలని ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల పరిధిలోని వేపలసింగారం, లింగగిరి ప్రభుత్వ పాఠశాలలో మండల వైద్యధికారి డాక్టర్ సనతో కలిసి విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. సర్పంచ్ అన్నెం శిరీషాకొండారెడ్డి, ఎంపీటీసీ ముడెం గోపిరెడ్డి, సీహెచ్ఓ పద్మ, పీహెచ్ఎస్ నూర్జహాన్, ఉపాధ్యాయులు, ప్రభాకర్, విజలక్ష్మి, ఆశ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : పిల్లల్లో నులిపురుగుల నివారణే లక్ష్యంగా ప్రభుత్వం ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తుందని మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, మండల వైద్యాధికారి డాక్టర్ సన అన్నారు. గురువారం హుజూర్‌నగర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో హెచ్ఎం ఉదయశ్రీ, సీహెచ్ఓ పద్మ, పీహెచ్ఎస్ నూర్జహాన్, రామకృష్ణ, హైమవతి, ఆశా కార్యకర్తలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లోని విద్యార్థులకు జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారిని నాగిని, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రుద్రంగి రవి, హెచ్ఎంలు శ్రీనివాస్‌రావు, బట్టు మధు, కట్ట మాధవి, వైద్య సిబ్బంది శ్యాంసుందర్‌రెడ్డి, నర్సయ్య, పుష్పావతి, సీత, ఆశా వర్కర్లు ఉన్నారు.

మఠంపల్లి : పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయటంతో వారిలో రక్తహీనతను నివారించవచ్చని మండల పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్.సుధాకర్‌నాయక్ తెలిపారు. గురువారం మఠంపల్లిలో పిల్లలకు ఆలబెండజోల్ మాత్రలను వేసి మాట్లాడారు. హెల్త్‌సూపర్‌వైజర్‌లు రవికుమార్, నాగేంద్రమ్మ, హెల్త్‌అసిస్టెంట్లు బెల్లంకొండ శ్రీనివాసరావు, భాస్కర్, ప్రియాంక, భూదేవి, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్ : ఆల్బెండజోల్ మాత్రల పంపిణీని ప్రారంభిస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్

నడిగూడెం : నులిపురుగులు రహిత సమాజానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఎంపీపీ యాతాకుల జ్యోతి కోరారు. గురువారం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేసే కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. అలాగే మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రల పంపిణీ నిర్వహించారు. ఎంపీడీఓ యం.యర్రయ్య, త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్.లక్ష్మీప్రసన్న, ఎంపీఓ ఎర్ర లింగారెడ్డి, ప్రిన్సిపాల్ ధనవిజయలక్ష్మి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మోతె : సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని డాక్టర్.నాగరాజు కోరారు. గురువారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులకు నులిపురుగుల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. సర్పంచ్ మెట్టు అలివేలు, పాఠశాల ప్రత్యేక అధికారి ధనలక్ష్మి, వైద్య సిబ్బంది సీత పాల్గొన్నారు.

మునగాల : సంవత్సరం నుంచి 19 ఏళ్ల వయస్సు గల వారు విధిగా ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని బరాఖత్‌గూడెం సర్పంచ్ కొప్పుల వీరమ్మ కోరారు. గురువారం గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో వైద్య శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. ముందుగా గ్రామంలో నులిపురుగుల నిర్మూలనపై అవగాహన ర్యాలీ నిర్వహిచారు. పల్లె దవాఖానా వైద్యాధికారి డా.పూజామాధురి, జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం కె.విమలకుమారి, ఉపాధ్యాయులు నాగరాజు, అంజన్‌రెడ్డి, కుమారి, కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఏఎన్ఎం భానుమతి, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు గ్రామపెద్దలు ఉన్నారు.



హుజూర్‌నగర్‌రూరల్ : విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేస్తున్న ఎంపీపీ, మండల వైద్యాధికారిణి



మునగాల : బరాఖత్‌గూడెం జెడ్పీహెచ్ఎస్‌లో ఆల్బెండజోల్ మాత్ర వేస్తున్న సర్పంచ్ వీరమ్మ

చిలుకూరు : జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్భంగా చిలుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు, అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు నులిపురుగుల నివారణ మాత్రలు వేశారు. డాక్టర్ నవ్య, హెల్త్ అసిస్టెంట్ శ్రీను, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

హుజూర్‌నగర్ : పట్టణంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సురభి సతీష్ కుటుంబాన్ని పట్టణ యువజన సంఘం నాయకులు మామిడి వసంత్‌కుమార్ గురువారం పరామర్శించి రూ. 25 కేజీల బియ్యం, కూరగాయలు, పండ్లు అందజేశారు. కార్యక్రమంలో చంటి, చంద్రశేఖర్, కిరణ్, నవీన్, విశాక్, శ్రీను, ప్రేమ్‌చంద్, హరీష్, బాలరాజు పాల్గొన్నారు.

రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

కోదాడరూరల్ : అర్హులైన రైతులు రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారిణి పి.రజిని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టాదారు పాస్ పుస్తకం, రైతు, నామిని ఆధార్ కార్డుల జీరాక్స్‌లతో ఆయా క్లస్టర్ల పరిధిలోని ఏఓఈలను సంప్రందించాలని పేర్కొన్నారు.

ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నియామకంపై హర్షం

మునగాల : తెలంగాణ కాంగ్రెస్ ఎన్నికల స్క్రీనింగ్ కమిటీలో పీసీసీ మాజీ అధ్యక్షుడు, నల్లగొండ ఎంపీ నలమాద ఉత్తమకుమార్‌రెడ్డికి చోటు దక్కడం హర్షించదగ్గ విషయమని కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు మండవ చంద్రయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నిర్ణయంతో ఆయన పార్టీ మారుతున్నారనే దుష్ప్రచారానికి తెరపడినట్లయిందని పేర్కొన్నారు.

కాంగ్రెస్ డెడ్‌లైన్‌తో దిగొచ్చిన ప్రభుత్వం

కాంగ్రెస్ పార్టీ పెట్టిన డెడ్‌లైన్‌తో బీఆర్ఎస్ ప్రభుత్వం దిగొచ్చి రైతు రుణమాఫీపై ప్రకటన చేసిందని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జిల్లేపల్లి వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సీఎం కేసీఆర్‌పై చేసిన ఒత్తిడి మూలంగానే కేసీఆర్ ఆఘమేఘాల మీద రుణమాఫీ ప్రకటన చేశారన్నారు.

విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

నడిగూడెం : చదువులో వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని నోడల్ అధికారి శరత్ బాబు కోరారు. గురువారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో తొలిమెట్టు కార్యక్రమంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అనంతరం రీసోర్సు పర్సన్‌లు రామ, నర్సింహారావు విద్యా సామర్థ్యంపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ సామినేని శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వాలవి కార్మిక వ్యతిరేక విధానాలు

హుజూర్‌నగర్ : ఐక్య పోరాటాలతో హక్కులు సాధించుకోవాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు అన్నారు. ఆగస్టు 9, 10 తేదీల్లో కలెక్టరేట్‌ల వద్ద నిర్వహించబోయే ఏఐటీయూసీ మహాధర్నా పోస్టర్‌ను హుజూర్‌నగర్‌లోని సీపీఐ కార్యాలయం వద్ద గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాన్ని అవలంబిస్తున్నాయని ఆరోపించారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్, సహాయ కార్యదర్శి డి.సుధాకర్ రెడ్డి, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జెట్టి ప్రసాద్, నాయకులు ఐ.వెంకటేశ్వర్లు, వై.రమేష్, జి.వెంకన్న పాల్గొన్నారు.

వికలాంగుల రాజకీయ రిజర్వేషన్లపై అసెంబ్లీలో చర్చించాలి

గరిడేపల్లి : త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నందున వికలాంగుల రాజకీయ రిజర్వేషన్లపై అసెంబ్లీలో చర్చించాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ కోరారు. గురువారం మండల కేంద్రంలో ఆ సంఘం మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. వికలాంగుల సామాజిక వర్గంపై సీఎం కేసీఆర్ స్పదించాలన్నారు. అన్ని రాజకీయ పార్టీలు వికలాంగులకు ఎమ్మెల్యే సీట్లను ప్రకటించాలన్నారు. సంఘం జిల్లా అధ్యక్షుడు కుర్ర గోపి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నాయకులు గుర్రం నరేష్, సైదులురెడ్డి, గురువయ్య, పెండెం పుల్లయ్య, నాగమణి తదితరులున్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

పాలకవీడు : మండలంలోని బెట్టెతండాలో గురువారం సీసీ రోడ్డు పనులకు సర్పంచ్ శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పరిషత్ నిధులు రూ.5 లక్షలతో సీసీ రోడ్డు పనులు చేపడుతున్నట్లు తెలిపాడు. వార్డు సభ్యుడు హాథీరామ్, గ్రామస్తులు నాగేష్, సోమ్లానాయక్, శివాజీ, బాలు, నానీ, సీతారాములు, వినోద్, కిషన్, శ్రీను పాల్గొన్నారు.

ఎడమ కాలువకు నీటిని విడుదల చేయాలి

నేరేడుచర్ల : నాగార్జునసాగర్ ఎడమ కాలువకు సాగు నీరు విడుదల చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధనుంజయనాయుడు డిమాండ్ చేశారు. గురువారం నేరేడుచర్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కృష్ణానది ఎగువ ప్రాంతాల్లో విస్తరంగా వర్షాలు పడుతున్నందున సాగర్ ఎడమ కాలువకు నీటి విడుదల చేపట్టి రైతులను ఆదుకోవాలన్నారు. సీపీఐ మండల కార్యదర్శి సింహాద్రి, నాయకులు రావుల సత్యం ఎ.లక్ష్మి, వెంకన్న, మధార్ ఉన్నారు.

కళ్ల కలకపై ఆందోళన చెందొద్దు

పాలకవీడు : కళ్ల కలకపై ఆందోళన చెందవద్దని ఆర్‌బీఎస్‌కే వైద్యాధికారి ఎస్‌కె.ఆరిఫ్ అన్నారు. గురువారం మండలంలోని జాన్‌పహాడ్, నాగిరెడ్డిగూడెంలోని కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కళ్లు ఎర్రగా మారడం, దురద, మంట, వెలుతురు చూడలేక పోవడం, నీరు కారడం లక్షణాలు కనిపిస్తే వారిని వారిని వెంటనే ఐసోలేషన్‌లో ఉంచాలన్నారు. వైద్యుల సూచనల మేరకు చికిత్స అందించాలని అన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది రాజు, ఏఎన్ఎం వరలక్ష్మి, హెచ్ఎం శ్రీరాం రెడ్డి, కేజీబీవీ ఎస్ఓ సుజాత పాల్గొన్నారు.

వృత్తి నైపుణ్యంపై శిక్షణ

నడిగూడెం : గ్రామీణ యువతీ, యువకులకు కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఉచిత శిక్షణలను సద్వినియోగం చేసుకోవాలని రత్నవరం గ్రామ సర్పంచ్ పగడాల పద్మ కోరారు. గురువారం రత్నవరం గ్రామ పంచాయతీ ఆవరణలో న్యాక్ సంస్థ సహకారంతో 15 రోజుల పాటు తాపీ మేస్త్రీలకు వృత్తి నైపుణ్యంపై నిర్వహించనున్న ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి మేకల నాగరాజు తదితరులు పాల్గొన్నారు. వైద్య సిబ్బంది, ఆశాలు, ఆయాలు, ఆర్‌పీలు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.